క్లుప్తంగా

మెయిన్ రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



విగ్రహాలు ఏర్పాటుపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని కొత్తవీధి వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పెదబొడ్డేడ వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల అభీష్టం మేరకు 30 అడుగుల మేర రోడ్డు విస్తరిస్తున్నామన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు, దేశ నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, సచివాలయాల మున్సిపల్ కన్వీనర్ తమరాన శ్రీనివాస్, మున్సిపల్ డీఈ నారాయణ, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

చేతిపంపు పనులకు భూమిపూజ



బోరు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

కె.కోటపాడు: గొండుపాలెంలో రెండు చేతిపంపుల ఏర్పాటుకు సర్పంచ్ బండారు కనక మల్లీశ్వరి, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మ శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సూచన మేరకు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ మండల ప్రజా పరిషత్, జెడ్పీ నిధులు మంజూరు చేశారు. పైడితల్లమ్మ ఆలయ ప్రాంగణంతోపాటు శ్రీ కృష్ణాలయం పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, సచివాలయ కన్వీనర్ బండారు లక్ష్మణరావు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ దొగ్గ ఉమాశంకర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి ఫ్రిజ్ వితరణ



ఫ్రిజ్‌ను అందజేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

మాకవరపాలెం: స్థానిక పీహెచ్‌సీకి ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ఫ్రిజ్‌ను బహూకరించారు. ఇక్కడ పీహెచ్‌సీ ల్యాబ్ విభాగంలో మందులు భద్రపరచడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ రూ.20 వేల విలువ చేసే ఫ్రిజ్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజారావు, వైద్యాధికారి సీతారామలక్ష్మి, సీహెచ్‌వో అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సామగ్రి

బుచ్చెయ్యపేట: రాజాంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మరిసా మేరీ ఇంట్లో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. శుక్రవారం ఆమె ఇంట్లో ఫ్రిజ్ వెనుక గ్యాస్ లీకై మంటలు వ్యాపించి రూ.20 వేలతోపాటు దుస్తులు, వంట సామగ్రి, గ్రైండర్ తదితర వస్తువులు కాలిపోయాయి. రూ.1.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది.

ఇరవై ఏళ్ల నాటి స్నేహం...

చోడవరం రూరల్: ఇరవై ఏళ్ల గడిచాక ఆ పాత మధురం అంటూ పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. 2001–2003 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూపు విద్యార్థులు గణతంత్ర దినోత్సవం రోజైన శుక్రవారం చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలిశారు. అప్పటి గురువర్యులు విశ్రాంత లెక్చరర్ ఎన్.దేముడు, పీడీ గోతిరెడ్డి రాంబాబు, ఎ.మురళీధర్, గుడిమెట్ల సత్యనారాయణ, మాల్యాద్రిలను సత్కరించారు. ప్రిన్సిపాల్ పి.ఉమారాణి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ, పైడిపాల నాగరాజు, వంశీ, స్వాతి, శేఖర్, ఆలీష, హైమ, శ్రీదేవి, మహాలక్ష్మి, కోమలి, రామచంద్ర పాల్గొన్నారు.



నర్సీపట్నం: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఆర్డీవో జయరాం



నర్సీపట్నం: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న కమిషనర్ రవిబాబు



నర్సీపట్నం: పారిశుధ్య కార్మికులకు కాస్మోటిక్స్ అందిస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ రామకృష్ణ



నర్సీపట్నం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి



రావికమతం: కొత్తకోటలో జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఐ అప్పలనాయుడు

మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఉత్తమ అధికారులకు పురస్కారాలు ప్రదానం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు

మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.. వాడవాడలా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలందించి సత్కరించారు. విద్యార్థుల మహనీయుల వేషధారణలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నర్సీపట్నం: రెవెన్యూ డివిజన్ నర్సీపట్నంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్.వి.జయరాం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, డీఎఫ్‌వో ఆర్.జగన్నాథ్ సింగ్, ఏఎస్‌డబ్ల్యూవో శ్యామల, సీఐ ఎన్.గణేష్, ఎంపీడీవో జయమాధవి తమ కార్యాలయా ఆవరణల్లో జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అన్నాజీవు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. సీఎంఆర్ సంస్థ ఉద్యోగులు పట్టణంలో 150 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో ఆర్డీవో కార్యాలయం ఏవో సూర్యనారాయణ, టౌన్ ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కమిషనర్ రవిబాబు దుస్తులు, కాస్మోటిక్స్ పంపిణీ చేశారు. మొత్తం 118 మందికి వీటిని అందజేశారు. కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, ఎండీ బాషా, నాయకులు యాదగిరి శేషు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

బీసీ బాలుర గురుకుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఆవశ్యకతను ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి విద్యార్థులకు వివరించారు. వ్యాస రచన తదితర పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు సత్తిబాబు, సత్యనారాయణ, శ్రీదేవి పాల్గొన్నారు.

నాతవరం: రిపబ్లిక్ డే సందర్భంగా ఆర్‌ఎస్‌ఏ సభ్యులు ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండాతో స్థానిక ప్రధాన కూడలి మీదుగా మెయిన్‌రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ ఎస్.ఎ స్.వి.శ్రీనివాస్‌నాయుడు, ఎస్‌ఐ రామారావు, ఎంపీడీవో హనుమంతరావు తమ కార్యాలయాల వద్ద జెండా ఎగురవేశారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంఈవోలు తాడి అమృత్‌కుమార్, కామిరెడ్డి వరహాలబాబు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, బీజేపీ మండలాధ్యక్షుడు లాలం వెంకటరమణ పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో తహసీల్దార్ ఆనందరావు, కృష్ణదేవిపేట రేంజర్ వెంకటరమణ, ఎంపీడీవో డేవిడ్‌రాజు, ఎస్‌ఐ నారాయణరావు, వైద్యాధికారి శ్యాంమ్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రోలుగుంట: మండలంలో తహసీల్దార్ కె.వరహాలు, ఎంపీడీవో విజయకుమార్, కేజీబీవీ ఎస్వో తులసి, ఎస్సై ఎల్. సురేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సహదేవుడు తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దీనిలో భాగంగా శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన గాంధీజీ, అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు తదితర వేషధారణలు ఆకట్టుకున్నాయి.

రావికమతం: కొత్తకోట సీఐ ఎల్.అప్పలనాయుడు, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. కొత్తకోట గాంధీజీ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ కోట నీలవేణి, తదితరులు జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.

మాడుగుల: మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గోపాల్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ శానాపతి కొండలరావు, ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. జేడీపేటలో ఇన్‌చార్జి ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి వి.రమేష్ జెండా ఆవిష్కరించి అంబేడ్కర్, గాంధీజీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేవరాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, పీహెచ్‌సీలో గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీ ఉగ్రాకుల గంగాభవానీ పాల్గొని జాతీయ జెండాకు గౌరవవందనం చేశారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఎస్‌ఐ డి. నాగేంద్ర, వైద్యాధికార్లు ఇ. పూజ్య మేఘన, వనజ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, ఎంఈవోలు బి.పడాల్‌దాస్, వి. ఉషారాణి, సూపరింటెండెంట్ జి.వి.రమణ పాల్గొన్నారు.

కె.కోటపాడు: సబ్ రిజిస్ట్రార్ బి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అయ్యన్న విద్యాసంస్థలో డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్ విద్యార్థులకు రిపబ్లిక్ డే విశిష్టతను వివరించారు.

మాకవరపాలెం: తహసీల్దార్ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎస్‌ఐ రామకృష్ణారావు, పీహెచ్‌సీ వైద్యాధికారి సీతారామలక్ష్మి తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు. తామరం ఇమ్మానుయేలు ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో రిటైర్డ్ జడ్జ్ సాల్మన్‌రాజు, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కేజీబీవీలో ఎస్‌వో త్రివేణి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాజారావు, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, ఇమ్మానుయేలు సంస్థ డైరెక్టర్ బిషప్ కె.జీవన్‌రాయ్, డీటీలు శంకర్, కృష్ణమూర్తి, ఎంఈవో మూర్తి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: ఎంపీడీవో సువర్ణరాజు, ఎస్‌ఐ డి. ఈశ్వరరావు తమ కార్యాలయాల వద్ద జెండా వందనం చేశారు. పలు గ్రామాల్లో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, పార్టీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు కే అచ్చింనాయుడు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: కె.జె.పురం సచివాలయం వద్ద మహనీయుల చిత్ర పటాల వద్ద సర్పంచ్ జామి రమణబాబు, పంచాయతీ కార్యదర్శి పెంకి శివఘన నివాళులర్పించారు. ఎం. కోడూరు హైస్కూలులో మాజీ సర్పంచ్ స్వర్గీయ గొల్లవిల్లి రామూర్తి నాయుడు జ్ఞాపకార్థంగా గతేడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వరుసగా రూ.2 వేలు, రూ.1,500, రూ.వెయ్యి చొప్పున ఆయన కుమారులు శ్రీరామూర్తి, మహలక్ష్మినాయుడు ప్రదానం చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ కోన అన్నపూర్ణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు, పడాల కొండలరావు, వరహమూర్తి పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో

కింతలి–గాదిరాయి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఎం. కృష్ణాపురం పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. సర్పంచ్ మెల్లి రాజేశ్వరి, వాసవీక్లబ్ వ్యవస్థాపకుడు, ఆలయ కమిటీ చైర్మన్ పుట్టా మోహన్‌రావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎం. అర్జునరావు, రీజనల్ చైర్మన్ శ్రీనాథు కన్నయ్యశెట్టి, కార్యదర్శి ఆనపగడ్డ అప్పారావు, కోశాధికారి పి. కొండలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడికాడ: తహసీల్దార్ బి.వి.రాణి, ఎస్‌ఐ నారాయణరావు, ఎంపీడీవో జయప్రకాష్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. 13 గ్రామ సచివాలయాల వద్ద సంబంధిత ఉద్యోగులు జెండా వందనం చేశారు.

చోడవరం రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వక్తృత్వ పోటీల్లో విజేత విద్యార్థులకు ప్రిన్సిపాల్ టి. రాధాకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. లక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వేడుకలో సర్పంచ్ శిరిసోళ్ల ఆదిగణపతినాయుడు, హెచ్ఎం ఎ.వి.జగన్నాథరావు, పేరెంట్ కమిటీ చైర్మన్ బి.హెచ్.రామారావు, పూర్వ చైర్మన్ శిరిసోళ్ల వరహాలు నాయుడు పాల్గొన్నారు. గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి.జె.సుందర్‌సింగ్ నేతృత్వంలో విద్యార్థుల పరేడ్ ఆకట్టుకుంది.

చోడవరం: చోడవరం పోలీసు గ్రౌండ్‌లో పోలీసు వందనాలతో సీఐ బి. శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్‌ఐ అప్పలనాయుడు, సూర్యనారాయణ, ఏఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాడి కాసు జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్యామ్‌సుందర్, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, బైన ఈశ్వరరావు పాల్గొన్నారు. తహసీల్దారు తిరుమలబాబు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, గాంధీ గ్రామం సర్పంచ్ గాడి అప్పారావు, లక్కవరంలో శీరంరెడ్డి వెంకటరమణ తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, కార్యదర్శి నారాయణరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్‌కుమార్



రోలుగుంట: కేజీబీవీలో జెండా ఎగురవేసిన ఎస్వో తులసి



దేవరాపల్లి పీహెచ్‌సీలో సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైద్యులు



మాకవరపాలెం: జెండా ఆవిష్కరిస్తున్న మాకవరపాలెం తహసీల్దార్ ప్రసాద్



రావికమతంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ మహేశ్వరరావు



మాడుగుల: ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు



గొలుగొండ: కృష్ణదేవిపేట అటవీశాఖ రేంజ్ కార్యాలయం వద్ద



మాడుగుల : ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ గోపాల్



కె.కోటపాడు : జెండా ఆవిష్కరణ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు



మాడుగుల రూరల్: ఎం. కోడూరులో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం



మాకవరపాలెం: జెండా ఆవిష్కరణలో ఎంపీపీ, వైస్ఎంపీపీ, తదితరులు



బుచ్చెయ్యపేట: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ నాగేశ్వరిదేవి



చోడవరం రూరల్: విజేతలకు బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్

అర్హులకు మేలు చేయడానికే 'గడపగడపకు'


డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: అర్హులెవరూ నష్టపోకూడదనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలుసుకుని న్యాయం చేస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. శుక్రవారం రెండో రోజు చీడికాడలో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గతంలో బియ్యం కోసం రేషన్ డిపో వద్ద, పింఛన్ కోసం పంచాయతీ ఆఫీసుల వద్ద పడికాపులు కాసేవారమని, నేడు ఆ పరిస్థితి లేదని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. తమ కష్టాలు తీర్చిన జగనన్నే మళ్లీ మళ్లీ రావాలని ఘంటాపథంగా చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో చీడికాడ సచివాలయం పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 35 కోట్లు 79 లక్షల 56 వేల లబ్ధి కలిగిందన్నారు. జీజీఎంపీ ద్వారా గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు మరో రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. హౌసింగ్ స్కీమ్ మంజూరు పేరిట తమ ఖాతాల్లో రూపాయి జమ చేశారని, ఇప్పుడు ఆ స్కీమ్ లేదంటున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన బూడి మాట్లాడుతూ గత టీడీపీ హయాం చివరి రోజులో ఓట్ల కోసం జనాలను ఈ విధంగా మోసం చేసిందని విమర్శించారు. గ్రామ యువకులు తమకు క్రీడా సామగ్రి కావాలని, డిజిటల్‌లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యూత్ అధ్యక్షుడు స్వామినాయుడు, చీడికాడ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మోసూరి సన్నిబాబు, షేకు సూర్యనారాయణ, సుంకర శ్రీను, కన్నూరి చెల్లంనాయుడు, ఇసింశెట్టి దేముడు, నాయకులు పరువాడ రామారావు పాల్గొన్నారు.

భగవంతుడు ఒక్కడే..



భక్తులకు ప్రబోధనలు చేస్తున్న జోనల్ సంయోజకులు చిదంబరరావు

కె.కోటపాడు: సృష్టిలో విభిన్న మతాలవారు వారి ఇష్టదైవాలను భక్తితో ఏ రూపంలో కొలిచినా భగవంతుడు ఒక్కడేనని అనకాపల్లి జోనల్ సంయోజకులు చిదంబరరావు అన్నారు. నిరంకారిబాబా ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాచిలవానిపాలెంలో సద్గురు సవేంద్ర హరదేవ్ మహరాజ్‌జీ ప్రబోధనలను వివరించారు. ఇతరులకు పరోపకారం చేయడం ద్వారా మానవ జీవితానికి సార్థకత చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ఉత్తరాంధ్రతోపాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి భక్తులు అధికంగా తరలివచ్చారు. మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాఖపట్నం జ్ఞాన ప్రముఖ్ ప్రేమ్ మీర్‌పురీ, పి.వి.రావు, రత్నాకర్, కిల్లి ఈశ్వరరావు, బి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరండి: ధర్మశ్రీ



చోడవరం: భీమిలిలో సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు భీమిలి సమీపంలో సంగివలస వద్ద ఈ సభ ఉంటుందన్నారు. ఈ సభకు చోడవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల నుంచి వచ్చే వారి కోసం ఆయా గ్రామాల నుంచి ఏర్పాటు చేశామని, బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల పర్యవేక్షణలో అందుబాటులో ఉంచామని సూచించారు. సభా ప్రాంగణానికి అంతా సకాలంలో చేరుకుని విజయవంతం చేయాలని కోరారు.

పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

చోడవరం: పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ కన్వీనర్ కందర్ప కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఇక్కడ ట్రస్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పస్ ఫండ్ (మూలనిధి) ఏర్పాటు, పేద బ్రాహ్మణులను ఆదుకునేందుకు చర్యలు, తదితర విషయాలపై తీర్మానించిన మేర సేవా ట్రస్ నుంచి సేకరించిన ఒక లక్ష 11 వేల రూపాయలను సంఘానికి అందజేశారు. పేద బ్రాహ్మణుల సంక్షేమానికి సేకరిస్తున్న మూలనిధికి సభ్యులంతా సహకరించడం ఎంతో శుభపరిణామమని సంఘం అధ్యక్షుడు పుట్రేవ్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

నాతవరం: త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పట్నుంచి గ్రామాల్లో పర్యటించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం రూరల్ సీఐ హరి తెలిపారు. నాతవరం పోలీసు స్టేషన్‌ను తొలిసారిగా ఆయన శుక్రవారం సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి మండలంలో ప్రధాన సమస్యలను ఎస్‌ఐ రామారావును అడిగి తెలుసుకున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఎండీ శేషగిరిరావు

బుచ్చెయ్యపేట: వడ్డాది మేజర్ పంచాయతీ యాదవ కాలనీలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి కె. రామలింగరాజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎండీ బి. శేషగిరిరావు రూ.1,01,116 విరాళంగా అందించారు. ఈ కంపెనీలో స్థానిక యాదవ కాలనీకి చెందిన యలమంచిలి నాగరాజు సైట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అతడి వినతి మేరకు ఆలయ నిర్మాణదారుల సంఘం బ్యాంక్ ఖాతాకు శుక్రవారం నగదు బదిలీ చేశారు.

ముగ్గురు పేకాటరాయళ్ల అరెస్ట్

బుచ్చెయ్యపేట: సీతయ్యపేటలో పేకాట శిబిరంపై శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. గ్రామ శివారులో పేకాట శిబిరంపై తమ సిబ్బందితో దాడి చేసినట్లు ఎస్‌ఐ డి. ఈశ్వరరావు తెలిపారు. ఈ దాడిలో నిందితుల నుంచి రూ.3,810 స్వాధీనం చేసుకున్నామన్నారు.

చోడవరం ఎంపీడీవో బదిలీ

చోడవరం: స్థానిక ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్‌సుందర్‌ను తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేశారు. ఆయన చోడవరం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి ఐదేళ్లు పూర్తయ్యింది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బదిలీ చేస్తూ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థానంలో తూర్పుగోదావరి జిల్లా నుంచే మరో అధికారి బదిలీపై రావచ్చని తెలుస్తోంది.